# చేపల చెరువు తగాదా..ఇరవై రోజులకు వాయిదా




**నార్సింగి, మే 14 సిరి న్యూస్, :**
మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో గత కొద్ది కాలంగా గ్రామస్థులకు ముదిరాజు లకు చేపల విషయమై పంచాయితీ నడుస్తుంది. గ్రామానికి చెందిన ముదిరాజు లు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 268 ప్రకారం సొసైటి గా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించు కొని గ్రామంలోని చెరువుల పై కోర్టు నుంచి హక్కులను పొందారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం చెరువులో చేపలు పడదామని సమాయత్తం అవుతున్న తరుణంలో గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. గతంలో మాదిరిగానే చెరువులలోపట్టిన చాపల లో గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని, చేపల మొత్తం డబ్బులు తమకే కావాలని ముదిరాజు లు పట్టు బట్టడం తో ఇరుపక్షాల మధ్య గొడవ మొదలయ్యింది. గ్రామస్థులకు ముదిరాజులకు మధ్య తగాదా ఏర్పడింది. దీంతో ముదిరాజులు పోలీసులను ఆశ్రయించి చేపలు పట్టడానికి సహకరించాలని కోరారు. బుధవారం రామాయంపేట సీఐ వెంకటరాజు గౌడ్ ఆధ్వర్యంలో వల్లూరు గ్రామంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువులో చేపలు పెట్టవద్దని మొండి కేసారు. దీంతో సీఐ వెంకటరాజు గౌడ్, మత్స్య శాఖ ఏడీ మల్లేష్, స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ల సమక్షంలో గ్రామ చవిడి వద్ద ఇరుపక్షాల ను కూర్చో బెట్టి మాట్లాడారు. తాము కూడా కోర్టుకు పోతామని, తమకు ఇరవై రోజుల గడువు కావాలని గ్రామస్తులు కోరగా వారు ముదిరాజులను ఒప్పించారు. ఇరవై రోజుల అనంతరం ఎవరి పక్షాన కోర్టు ఉత్తర్వులు ఇస్తే వారు చెరువులో చేపలు పట్టుకోవాలని, అప్పటి వరకు అందరూ సమన్వయం పాటించాలని,ఫ్ ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణం ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. నిర్ణయించిన ఒప్పందాన్ని ఎవరు అధి గమించినా చట్ట పరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గిరిజన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్దే



**మెదక్ , మే 14 సిరి న్యూస్ః :**
రాష్ట్రంలో గిరిజన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్దేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హవేళిఘనపూర్ మండలం దూప్‌సింగ్ తండాలో సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు. సేవాలాల్ ఆలయం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు బంజారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా కేసీఆర్ తీర్చిదిద్దారన్నారు. తండాలు పంచాయతీలుగా ఏర్పాటు కావడంతో అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో పంచాయతీలు అభివృద్ధికి దూరమవుతున్నయన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయగౌడ్, సాయిలు, భిక్షపతిరెడ్డి, పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి : ఏసీపీ సదానందం

**మద్దూరు, మే14 సిరి న్యూస్:**



శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం అన్నారు. గురువారం మద్దూరు పోలీస్ స్టేషన్ ను ఏసీపీ సందర్శించారు. ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా మద్దూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఏసీపీ సదానందానికి చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్ పూలమొక్కను అందించ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.అవినీతికితావులేకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలన్నారు. రక్షణ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదాశివరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు. అనతంరం ఏసీపీ సదానందంను జయశంకర్ సేవా సమితి వ్యవస్థాపకులు కొత్తపల్లి సతీశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు.

# 99వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

**గుమ్మడిదల,సిరి న్యూస్:**



ప్యారానగర్ డంపింగ్‌యార్డును రద్దు చేయాలని ప్యారానగర్, నల్లవెల్లి గ్రామాల రైతులు, మహిళలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 99వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల్లో రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాలు సభ్యులు సంయుక్తంగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి.పండుగలు, శుభకార్యాలు వదులకుని తమ పిల్లలభవిష్యత్ కోసం డంపింగ్‌యార్డునురాష్ట్ర ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా రాష్ట్ర సర్కారు, జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం అన్యాయమని రైతుల జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర పాలకవర్గం స్పందించి డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు కౌన్సెలింగ్

**సిర్గాపూర్, మే14 సిరి న్యూస్ః**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం పొందేందుకు విద్యార్థినిలు మే 16న జరిగే కౌన్సెలింగ్‌కు హజరు కావాలని ప్రిన్సిపాల్ లిక్కి శైలజ బుధవారం తెలిపారు.ఈమేరకు టెన్త్ మార్కుల జాబితా 2024-25, టీసీ,కండక్ట్, కులం, ఆదాయ ధృవీకరణ, మూడు కలర్ పాస్ ఫొటోలు, ఆధార్, పీహెచ్‌సీ, ధృవీకరణ పత్రాలతో శుక్రవారం ఉదయం 11గంటలకు పీవీటీజీ కళాశాల హయత్‌నగర్ లో కౌన్సెలింగ్‌కు హజరు కావాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ సిర్గాపూర్ సెల్ నెంబర్ 8333925391 కు సంప్రదించాలని సూచించారు.